నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 06 ఆగస్టు 2024 | పేజీలు 8

సూర్య 18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా,
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయంగా
అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా దినదిన ప్రవర్ధమానంగా
18వ వసంతంలోకి దూసుకెళుతున్న ప్రజల మానస పుత్రిక
నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు...



భగవత్ కృపతో నేను సంతృప్తి చెందుతూ
మా ట్రస్టు ద్వారా అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు
- ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్య శాలలో నిత్యం 700 మందికి పైగా నిత్యాన్నదానం
- మునిసిల్ పరిధిలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి 10,000/- ఆర్థిక సాయం.
- ప్రజా సౌకర్యార్థం ఒక ఉచిత కైలాస యాత్రా రథం
- జన ప్రయోజనార్థం 5 శీతల శవ పేటికలు
- టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు భారీ పారితోషికాలు
- ఆత్మకూరులోని మునిసిపల్ బస్టాండ్, నెల్లూరుపాలెం కూడలిలో నిత్యం వేలాది మందికి ఉచితంగా తాగునీరు, మజ్జిగ పంపిణీ



ఇట్లు మీ అభిమానపాత్రుడు...
కంచి పరమేశ్వర రెడ్డి
చైర్మన్ - శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్
శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్
ఆత్మకూరు




# ఆటోనగర్.. భాగ్యం కల్పించేనా..!?

- రోడ్డుపైనే మరమ్మత్తులు సాగాల్సిందేనా..!
- ప్రజల పాట్లు యధావిధేనా..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు నడిబడ్డున బీఎస్ఆర్ సెంటరు నుండి మండలపరిషత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంఈవో, ఎక్సైజ్, వెలుగు, ఎన్ఆర్ ఈజీఎస్ తదితర కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, హైస్కూలు, బాలికోన్నత పాఠశాల, వివిధ ప్రవేటు విద్యాసంస్థలకు వెళ్ళే రహదారికి ఇరువైపులా ఆటో వర్క్‌షాపులను కార్మికులు ఏర్పాటు చేసుకొని తమ బతుకుదెరువు అనాదిగా సాగిస్తున్నారు. ఈ మార్గంలో వాహనాలను నిత్యం రోడ్డుపై అడ్డంగా పెట్టి మరమ్మత్తులు చేస్తుంటారు. అదీగాక వెల్డింగ్ పనులు కూడా చేస్తుంటారు. ఈ పరిస్థితి -మిగతా 2లో

> ఆత్మకూరులో ఆటో కార్మికులు 18 ఏళ్లుగా అరిచి గీపెడుతున్నా ఆటోనగర్ కల కలగానే మిగలడం.. శంఖుస్థాపన చేసినా.. అతీ గతీ లేకపోవడంతో ఆత్మకూరు పట్టణంలో వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉండగా, ప్రజలకు అసౌకర్యం కూడా అదే తరహాలో ఉంది. రోడ్డుకిరువై పులా వాహనాలను నిలిపి మరమ్మత్తులు చేసు కుంటుండగా ఆ మార్గాన వెళ్లే ప్రజలు మాత్రం తీవ్రంగా ఇబ్బందిపడు తున్నారు. ఎన్ని దఫాలు ఈ విషయమై 'మేజర్‌న్యూస్' అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకెళ్ళినా.. స్పందన కరువైంది. ఇక ఆటోనగర్ హుళక్కేనా ! రోడ్డుపైనే వాహన మరమ్మత్తులు సాగాల్సిందేనా.. గతంలో చేసిన పోరాటాలు వృధాయేనా.. భూమిపూజ చేసినా ఫలితం శూన్యమేనా.. ప్రజల అగచాట్లు కొనసాగాల్సిందేనా.. అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## సోమిరెడ్డి అవినీతితో.. రైతుల కంట కన్నీరు

- టీడీపీ నిర్లక్ష్యం వల్లే యాష్ పాండ్‌కు గండి
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మాజి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



లోపల పేజీలో

సూర్య
18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


శ్రీ ఓ.ఆనంద్ గారు
జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.


శ్రీ బి.శ్రీనివాసులు గారు
డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్


శ్రీ బి.బాలాజీ నాయక్ గారు
ఎం.పి.డి.ఓ., ఆత్మకూరు.

ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా,
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయంగా
అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా దినదిన ప్రవర్ధమానంగా
18వ వసంతంలోకి దూసుకెళుతున్న ప్రజల మానస పుత్రిక
నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు...


ఎం.శిరీష ఎ.పి.ఓ
జాతీయ ఉపాధి హామి పథకం, ఆత్మకూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

సూర్య 18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పత్రికా రంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ నిర్భయముగా సంచలన వార్తలు ప్రచురిస్తూ...
ప్రజాభిమానం పొందుతున్న ఆంధ్రుల అభిమాన పత్రిక
నేటి దిన పత్రిక సూర్య కు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం, మర్రిపాడు మండలం.

మునెయ్య - టెక్నికల్ అసిస్టెంట్
రవీంద్ర - టెక్నికల్ అసిస్టెంట్
నరసింహారెడ్డి - టెక్నికల్ అసిస్టెంట్

ఫీల్డ్ అసిస్టెంట్లు
ఏపీఎం, ఎఫ్ఏలు మరియు కార్యాలయ సిబ్బంది

బి.సౌజన్య - చాబోలు
పి.సుధాకర్ - ఏపిలిగుంట
డి.వెంకటసుబ్బయ్య - కంపసముద్రం
వి.బాల వెంగలరెడ్డి - ఖాదర్‌పూర్
షేక్ ఖాదర్ బాషా - నందవరం
సి.హెచ్.రోశయ్య - నాగినేనిగుంట
సి.హెచ్.వెంకటేసులరెడ్డి - సింగనపల్లి
సి.హెచ్.దొరసానమ్మ - తిక్కవరం
యం.తిరుపతి - రామానాయుడుపల్లి
కె.వెంకటేశ్వర్లు - పడమటినాయుడుపల్లి

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : డీఆర్ఓ లవన్న

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా రెవిన్యూ అధికారి లవన్న ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వచ్చిన అర్జీదారులు తమ తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్ఓ లవన్న మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. నిర్దేశిత సమయంలోగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సరైన పరిష్కారం చూపకుండా అర్జీలను మూసివేయడం తగదన్నారు. అర్జీలను మొక్కుబడిగా కాకుండా సమస్య మూలాల్లోకి వెళ్లి పరిశీలించి తిరిగి ఆయా సమస్యలు పునరావృతం కాకుండా ఉండేవిధమైన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డీఆర్వోతోపాటు జడ్పీ సీఈఓ కన్నమనాయుడు, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి అర్జీలు స్వీకరించారు.



# ఓబీసీలు సంక్షేమ కమిటీలోకి.. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు

**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీలు) సంక్షేమ పార్లమెంటు కమిటీకి జరిగిన ఎన్నికలలో వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఎన్నికైనట్లుగా రాజ్యసభ పార్లమెంటరీ బుల్లెట్ అధికారికంగా ధ్రువీకరించింది. మొదటి సిట్టింగ్ తేదీ నుండి ఒక సంవత్సరం ఈ కమిటీలో సభ్యత్వం ఉంటుంది. ఎంపీ బీద మస్తాన్ రావుతోపాటుగా మరో 9 మంది పార్లమెంటు సభ్యులు ఈ కమిటీకి ఎంపికయ్యారు. పార్లమెంటరీ ఓబీసీ సంక్షేమ కమిటీకి ఎంపికైనందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ విజయ సాయి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వైవి సుబ్బారెడ్డి తదితరులకు ఎంపీ బీద మస్తాన్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ బీద మస్తాన్ రావు మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338(బి) కింద ఏర్పాటైన వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ సమర్పించే నివేదికలను పరిగణలోకి తీసుకోవడం, కేంద్ర ప్రభుత్వ, కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని అంశాలపై తీసుకున్న చర్యలను ఉభయ సభలకు నివేదించడం కమిటీ యొక్క ముఖ్య బాధ్యతలలో ఒకటనిబీ ఇతర వెనుకబడిన తరగతులకు ఉన్న ఉద్యోగాలలో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలించడం, ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించి ఉభయ సభలకు నివేదించడం.. తదితర కార్యక్రమాలను ఓబీసీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ చేపడుతుందని ఎంపీ బీద మస్తాన్ రావు తెలిపారు.




# రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ముగ్గు చూపేలా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సెక్రెటరీ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ పేర్కొన్నారు. ఆయనను కలిసిన సంస్థల ప్రతి నిధులతో మాట్లాడుతూ.. స్వచ్ఛంద సేవా సంస్థలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, అలాగే రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్సహించేలా కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు, సేంద్రియ వ్యవసాయం వైపు యువత పాటుపడాలని కోరారు.

ఆయన కలిసిన వారిలో రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య సెక్రెటరీ అధ్యక్షులు పీవీ రమణయ్య, రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల సమాఖ్య సెక్రటరీ పి.ప్రకాష్, రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అడ్వైజర్ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వాయునాడ్ బాధితులకు విరాళాలు సేకరణ




**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కేరళలో కురిసిన అతివృష్టి వలన భారీ వర్షాలు కురిసినందున అక్కడ కొండచరియలు విరిగి ఇళ్లపై పడడంతో కొంత మంది మరణించడం, అలాగే ఆస్తి నష్టంతో పాటు సర్వం కోల్పోయారని, వీరిని ఆదుకునేందుకు సీపీఎం రాష్ట్ర కమిటీ రెండు రోజులపాటు విరాళాల సేకరణకు పిలుపులో భాగంగా సీపీఎం సోమవారం కావలిలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టిందని పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలిపారు. ముఖ్యంగా వాయూనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, అంతేకాకుండా మేధావులు ఉద్యోగులు, ప్రజలు వారిని ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్ బి.కృష్ణయ్య, కె.చెన్నయ్యతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్వతంత్ర దినోత్సవం పెరేడ్‌కు

# ఎన్‌సీసీ విద్యార్థులు ఎంపిక

### విద్యార్థులకు అభినందించిన కళాశాల కరస్పాండెంట్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాండేట్స్ ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ విజయవాడలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన ఎన్‌సీసీ క్యాండేట్స్ ఎంఎస్‌సీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కె.కొండబాబు, జూనియర్ అండ్ ఆఫీసర్ కె.సాగర్ సెకండ్ ఇయర్ బీకాం, కంప్యూటర్స్ సర్జంట్, వై.రఘువీరసింహ సెకండ్ బీకాం కంప్యూటర్ సర్జంట్ సరైన శిక్షను అందించి పెరేడుకు ఎంపికయ్యేందుకు సహకరించిన ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ కిరణ్ కుమార్‌ను సోమవారం జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో విశ్వదయ రెక్టార్, కరస్పాండెంట్ డి.వినయ్ కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి అభినందనలు తెలిపారు.

## పొదలకూరు తహసీల్దారుగా సారంగపాణి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నూతన తహసీల్దారుగా మలిశెట్టి సారంగపాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తిరుపతి జిల్లా, వాకాడు మండలం డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. పలువురు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు సత్వరమే సేవలందిస్తానన్నారు.

## కావలి తహసిల్దార్‌గా శ్రావణ్ కుమార్



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో ఇటీవల మండల రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న నాగేష్‌ను గుంటూరుకు బదిలీ చేయడం తెలిసిందే. ఆయన స్థానంలో సోమవారం పి.శ్రావణ్ కుమార్ మండల రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వీరు గతంలో నాయుడుపేట, కలెక్టర్ ఆఫీసులో పని చేశారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు సోమవారం దుర్గం పల్లిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను, పాఠశాల యొక్క అన్ని రికార్డులను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పరిశీలించి పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. విద్యార్థుల సామర్థ్యాలు నైపుణ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నాయన్నారు. మెనూ ప్రకారం ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం రుచి శుచిగా చేయాలని భోజన కార్మికులకు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. మనబడి మన భవిష్యత్తు పనులైన నూతన టాయిలెట్స్ నిర్మాణం, హ్యాండ్ వాష్ పాయింట్స్, ఫుట్‌పాత్‌లను చాలా నాణ్యతగా నిర్మించడం పట్ల ప్రధానోపాధ్యాయులు షేక్ జాఫర్ అహ్మద్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** 108లో మహిళ ప్రసవించిన సంఘటన ఏఎస్‌పేట మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. దుత్తలూరు మండలం సోమల రేగడ గ్రామానికి చెందిన లక్ష్మీదేవి, తమ కుటుంబ సభ్యులతో కంపకర్ర కొట్టేందుకు పొనుగోడు గ్రామానికి వచ్చారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 3 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది అంబులెన్స్‌తో లక్ష్మీదేవి, ఇంటికి చేరుకొని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలోని ఆడపిల్లకు లక్ష్మీదేవి జన్మనిచ్చింది. ఈమెకు ఇది మూడో సంతానం. ఇంతకుముందు ఇద్దరూ పిల్లలు ఉన్నారు. పురిటి నొప్పులు పడుతున్న లక్ష్మీదేవి ప్రసవించడానికి ఈఎంటి ఎస్.కె. ఖాదర్ బాషా, పైలెట్ మబ్బు లక్ష్మయ్య తగిన చర్యలు తీసుకున్నారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. ప్రసవం అనంతరం లక్ష్మీదేవిని, శిశువును ఆత్మకూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీదేవి, కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పేర్కొన్నారు. ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్ అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. వెంగళ రావు నగర్ వీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని తెలిపారు. అనంతరం తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. బిడ్డకు తల్లిపాలు 6 నెలల వరకు ఇవ్వడం వలన బిడ్డకు సంపూర్ణ పోషక విలువలు అందుతాయని తెలియజేశారు. తల్లిపాలలో నీరు, ఖనిజ లవణాల విటమిన్లు, మినరల్స్ తగినంత పోషక ఆహారం ఉంటుందని పేర్కొన్నారు. తల్లి తన బిడ్డకు పాలివ్వడం ద్వారా తల్లి బిడ్డల మధ్య మాతృత్వం అనే బంధం ఏర్పడుతుందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రతి అంగన్వాడి, ఆరోగ్య కేంద్రాల్లో, మహిళా మండలి కార్యక్రమాలలో గర్భిణీలకు, బాలింతలకు



సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాలు తాగిన శిశువులకు, ఇతర పాలు తాగే శిశువుల కన్నా ఎక్కువ తెలివితేటలు కలిగి ఉంటారన్నారు. కాన్పు అయిన వెంటనే బిడ్డకు పాలు పట్టడం, తరచూ పాలు ఇవ్వడం వల్ల తల్లి రొమ్ముకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు పోషణ అందిస్తుందన్నారు. ఈనెల 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది పి.సురేష్, మన్సూర్, అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి, విజయ, మహాలక్ష్మి, తులసి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదాని వరల్డ్ స్కూల్‌లో ఘనంగా భాషా వారోత్సవాలు





ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్‌లో సోమవారం భాషా వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ఈ ఉత్సవాలు వారం రోజులపాటు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు అదాని వరల్డ్ స్కూల్, అదాని సైనిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అకడమిక్ హెడ్ వారోత్సవాల బ్యానర్‌ని ఆవిష్కరించారు. సైనిక్ విద్యార్థులు ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు ఆంగ్లభాషలో హిందీలోనూ రోల్‌ప్లే నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తెలుగు, ఆంగ్ల భాషా సంబంధిత నృత్యాలు చేసి అలరించారు. విద్యార్థులు త్రిభాషా సూత్రంతో మూడు భాషల్లోను మాతృభాష గొప్పదనాన్ని వర్ణిస్తూ మాట్లాడారు. పాటలు పాడి అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. మాతృభాషను మరవొద్దు, అన్య భాషలు విడవొద్దు.. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మాట్లాడాలంటే భాషపై పట్టు ఉండాలన్నారు. అందుకు మన దేశంలో త్రిభాషా సూత్రాన్ని అమలు చేశారని, తద్వారా విద్యార్థులు భాషపై పట్టు సాధించి విజయాలు సాధిస్తారని తెలియజేశారు. అనంతరం అకడమిక్ ఇంచార్జ్ రాబిన్ మాట్లాడుతూ.. జాతీయ విద్యావిధానం-2020 ప్రకారం ప్రతి విద్యార్థి ప్రాంతీయ భాషపై అవగాహనతో కూడిన విద్య అమలు చేయాలని తెలిపిన విధంగా మా పాఠశాలలో ఈ భాషా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆంగ్ల, హిందీ, తెలుగు భాషోపాధ్యాయులు నిర్వహించిన కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆటోనగర్ భాగ్యం కల్పించేనా !?

(మొదటి పేజీ తరువాయి)



అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, క్రిస్టియన్‌పేట, మేదరవీధి తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతుండే వారు. వెల్డింగ్ పనుల వల్ల కళ్ళకు ఇబ్బంది కలుగుతుందని కూడా ఆందోళన చెందుతుండే వారు. 15 ఏళ్ల క్రితం స్థానిక నాయకుడు, ఆటో కార్మిక సంఘ గౌరవాధ్యక్షుడు, ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి కార్మికులతో కలిసి ఆటోనగర్ సాధనకై పోరాటాలు సాగించారు. ఆటోనగర్‌కు ప్రత్యేకంగా స్థలం శివార్లలో కేటాయించాలని అనేక దఫాలు రాస్తా రోకోలు, ధర్నాలు, తదితర ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది తహసీల్దార్లు హామీలిచ్చినా.. అమలుకు నోచుకోనందున 'సూరా' ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు కూడా చేపట్టగా, అధికారులు హామీలిచ్చి విరమింపజేశారు. కాగా 2016-17ల ఆర్థికశాఖ మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ పి.కృష్ణయ్య తదితరులు నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నరసాపురం సమీపంలో ఆటోనగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన గావించారు. రెండు దఫాలు అధికారులు, ఆటో కార్మికులతో ఈ స్థలాన్ని పరిశీలించి ఇక్కడే ఆటోనగర్ కేటాయించేలా నిర్ధారించారు. ఈ ప్రతిపాదన గురించి మళ్లీ పట్టించుకోనందున మరుగున పడింది. 2017లోనే ఈ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బల్లినేని కృష్ణయ్యనాయుడు దృష్టికి ఆటోనగర్ విషయం తీసుకెళ్ళారు. దాంతో అధికారులతో ప్రతిపాదిత స్థలంలో ఆటోనగర్ ఏర్పాటుకు భూమిపూజ కూడా నిర్వహించారు. ఆటోనగర్ వచ్చేసిందోచ్.. అంటూ హడావిడి చేశారు. కానీ అనంతరం ఆటోనగర్ అంశమే అందరూ మరిచారు. కానీ ఆత్మకూరు పట్టణంలో బీఎస్ఆర్ సెంటరు నుండి తిప్పమీదకు వెళ్లే ప్రాధాన్యత కలిగిన రహదారి అంచునే ఆటో దుకాణాలు, రోడ్డుమీదనే వాహనాలు, మరమ్మత్తులతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆటోనగర్ ఏర్పాటైతేనే కార్మికులకు సౌకర్యంగా ఉంటుంది.. జనాల అవస్థలు తొలగుతాయని, అందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు. ఇలాంటి అంశాలను ప్రాధాన్యతా క్రమంగా ప్రభుత్వం పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కర్రసాము పోటీల్లో సింహపురి కరాటే అకాడమీ ఘన విజయం



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : ఇంటర్నేషనల్ శిలంబ (కర్రసాము) ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ పోటీల్లో సింహపురి కరాటే అకాడమీ విద్యార్థులు ఘనవిజయం సాధించారు. జిల్లాలోని విద్యార్థులు కీర్తి ప్రతిష్టలు సంపాదించారు. సింహపురి కరాటే అకాడమీ కోచ్ సిహెచ్ ధనుష్ ఈవిషయాన్ని సోమవారం తెలిపారు. ఇంటర్నేషనల్ శిలంబ (కర్రసాము) ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ రెండు రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చి పట్టణం నేషనల్ కాలేజీలోని ఇండోర్ స్టేడియంలో జరిగినాయి. శిలంబ (కర్రసాము) ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ శిలంబ వరల్డ్ ఫెడరేషన్ అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిపారు. ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో ముత్తుకూరు మండలానికి చెందిన సింహపురి కరాటే అకాడమీ మూడు మెడల్స్ సాధించింది కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వి.జ్యోతి 48 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అదేవిధంగా 36 కేజీల విభాగంలో సిహెచ్ నాగ మౌనిక సిల్వర్ మెడల్, 28 కేజీల విభాగంలో కె.సాహిత్య సిల్వర్ మెడల్‌ను పొందారు. గెలుపొందిన విద్యార్థులకు తిరుచ్చి కలెక్టర్ డాక్టర్ సెంథిల్ కుమార్ ఐపీఎస్ చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందనలు తెలియజేసి మరిన్ని మెడల్స్ గెలుపొందాలని ఆకాంక్షించారు. సింహపురి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఎక్కడ పోటీల్లో పాల్గొన్నా కచ్చితంగా విద్యార్థులు మెడల్స్ సాధించడం చాలా గర్వకారణమన్నారు. నెల్లూరు జిల్లాకే సింహపురి కరాటే అకాడమీ విద్యార్థులు మంచి పేరు తీసుకొస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశంసించారు. కోచ్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యా సామర్థ్యాలు మెరుగుపడాలి



అనంతసాగరం, మేజర్‌న్యూస్ : విద్యార్థిని విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు, నైపుణ్యాలు, ప్రజ్ఞ, సృజనాత్మకత వృద్ధి చెందేలా పాఠ్య ప్రణాళికలు రూపొందాలని అనంత సాగరం మండలం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని జంగాల కాలనీ, మంచాలపల్లి, వరికుంటపాడు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అభ్యసన పునస్పరణకు వర్క్‌బుక్ నిర్వహణ తప్పక పాటించాలన్నారు. పాఠశాలల్లోని నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను భవనాలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు నాణ్యమైన మెనూ పాటించాలని ఆదేశించారు.

## ప్రయాణీకులకు ఆ చెట్టే.. బస్ షెల్టర్



అంబేద్కర్‌నగర్ వద్ద బస్‌షెల్టరుగా ఉన్న చెట్టు

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అంబేద్కర్‌నగర్ వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలన్న వారి అభ్యర్థన కంఠశోషగానే ఉందని వాపోతున్నారు. కాలనీ బస్టాండు వద్ద ఒక రచ్చబండ ఉండగా మధ్యలో ఉన్న ఒక చెట్టే బస్ షెల్టరుగా వినియోగించుకుంటున్నారు. ఎండల్లో కానీ, వర్షంలో కానీ ఈ చెట్టు కింద తడిసిముద్దవుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్ళ నుండి తమ బస్టాండు వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులైన తమ అసౌకర్యం, అవస్థ గుర్తించి ఒక బస్‌షెల్టరు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పును మాల మహానాడు వ్యతిరేకిస్తుంది

▶ మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జస్టిస్ చంద్రచూడు వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు కేవలం మోడీ ప్రభావంతో ఇచ్చిన తీర్పు మాత్రమేనని ఈ తీర్పును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు వ్యతిరేకిస్తుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య సోమ వారం నెల్లూరు ప్రెస్‌క్లబ్ నందు విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2004లో సుప్రీంకోర్టు 5మంది జడ్జిలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్సెస్ చెన్నయ్య కేసుపై తీర్పు ఇస్తూ వర్గీకరణ అంశం రాజ్యాంగ పరమైనదని, వర్గీకరణ చేయడానికి రాష్ట్రాలకు ఎలాంటి అధికారం లేదని, ఒకవేళ చేయాలను కుంటే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏకంగా తీర్మా ణాలు చేసి దానిని పార్లమెంటులో 1/3 మెజా రిటీతో ఆమోదించాలని తెలిపారని, రాజ్యాంగం 341 ఆర్టికల్ ప్రకారం గానీ ఆర్టికల్ 14, 16 ప్రకారం గాని వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని జస్టిస్ ఉషామెహ్రా నొక్కి వక్కాయించిన విష యాన్ని గుర్తు చేశారు. వర్గీకరణ జరపాలంటే జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఒప్పుకోవాలని అంతే కాకుండా దేశంలోని సగం రాష్ట్రాలు వర్గీకరణ తీర్మానం చేయాలన్నారు. కానీ నేడు నాలుగు రాష్ట్రాలు తప్ప మిగిలిన రాష్ట్రాలు ఒప్పుకోలేదని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాయావతి దీనిని వ్యతిరేకించినప్పటికీ మోడీ అధికారంతో రాజ్యాంగ వ్యతిరేక తీర్పుకు మూలకారాకు డైనాడని అన్నారు. వర్గీకరణ చేస్తే దాని ప్రకారం మాదిగ, మాల సామాజిక వర్గం మాత్రమే లబ్ధి పొందుతాయని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉప కులాలు ఎలా లబ్ధి పొందుతాయో మాన్యులు తెలపాలన్నారు. దానికి తోడుగా ఓ బీసీలకు చెందిన క్రిమిలేయర్ ఎస్సీ కులాలకు వర్తింపచేశారని, ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా? మోడీ మనువాదం కాక మరేంటని ప్రశ్నించారు. పెరిగిన జనాభా రీత్యా రిజర్వేషన్లు పెంచాలి కానీ దాని జోలికి పోలేదన్నారు. ముఖ్యమంత్రి మదన పల్లె ప్రాంత పర్యటనలో భాగంగా జరిగిన అల్లర్ల లో గాయాలపాలైనది మాలలేనని, కేసుల్లో ఉన్నది పరారైనది మాలలేనని ఒక్క మాదిగ కూడా పాల్గొనలేదన్నారు. మరి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు నేడు ఎస్సీ వర్గీకరణ తామే చేసినట్లు చెప్పుకుం టూన్నారని మందకృష్ణను అడ్డుపెట్టుకొని మోడీ ఆడిన డ్రామా మాత్రమే ఈ ఎస్సీ వర్గీకరణ అని తెలుసుకోవాలన్నారు. మాలల ప్రాథమిక హక్కుల్ని కాలరాస్తూ, మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నా వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. మాలల పట్ల జరుగుతున్న అన్యాయాలకు ప్రతిగా తాము ధర్మ యుద్ధం ప్రకటిస్తున్నామని, ఇందులో భాగంగా 7వ తేదీన వీఆర్సీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి నల్ల బ్యాడ్జీలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతియుతంగా కలెక్టరేట్ వరకు నిరసన తెలుపుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. తమ మనవిని పరిశీలించి రాజ్యాంగ వ్యతిరేకమైన, మోడీ ప్రభావితమైన ఈ తీర్పు అమలును నిలిపి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల ప్రధాన కార్యదర్శి కట్టేటి మోహనకృష్ణ, జిల్లా అధ్యక్షులు బల్లి వెంకయ్య, జిల్లా యువజన అధ్యక్షులు బల్లి శరత్ కుమార్, గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఫిర్యాదు చేయండి : అడిషనల్ ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** మీ సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చునని ఫలితంగా పరిష్కారం మార్గం చూపుతామని జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య తెలిపారు. సోమవారం నెల్లూరు నగరంతోపాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను ఆమె అడిగి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలో నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. నెల్లూరు పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళను అనధికారికంగా గుర్తు తెలియని వ్యక్తులు యాప్ ద్వారా లోన్ తీసుకొని ఇబ్బంది పెడుతున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకొని కోరారని, పరమేశ్వరి నగర్‌కు చెందిన మహిళ కార్తీక్ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకొని, ఇప్పుడు చట్ట పరమైన వివాహానికి అంగీకరించడం లేదని, అతను ఇబ్బందులు పెడుతూ, బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని ఫిర్యాదు చేసారని, ఉదయగిరి పరిధిలోని కృష్ణారెడ్డి పాలెంకి చెందిన చెంచు రెడ్డి అను వ్యక్తి పొలంలో పసుపును పండించి, గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన వారాహి స్పైసెస్ అండ్ కో వారికి 8 లక్షలకు అమ్మగా, కంపెనీ వారు నగదు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, విచారించి న్యాయం చేయాలని విన్నవించారాన్నారు. కుటుంబ తగాదాల కారణంగా భర్త వేధింపులకు గురి చేస్తూ, తన పిల్లలను తీసుకొని వెళ్లిపోయాడని, విచారించి న్యాయం చేయాలని కోటమిట్టకు చెందిన మహిళ ఫిర్యాదు చేసారని, అదేవిధంగా తన పిల్లలలను పట్టించుకోవడం లేదని మరో మహిళ ఫిర్యాదు చేసారన్నారు. నెల్లూరు నగరానికి చెందిన ఒక ఎన్‌జీఓ ట్రస్టుకు జరోదా-తివారీ గ్రూప్స్ ద్వారా 12 కోట్లు విరాళాలు విప్పిస్తామని శ్రీనివాసులు, సాయి, అభినవ్, హరీష్ రెడ్డి అనువారు మాయమాటలు చెప్పి ప్రాసెసింగ్ చార్జీల కింద రూ.18లక్షల నగదు కట్టించుకొని ఎటువంటి విరాళాలు విప్పించకపోగా, తప్పుడు కేసులు పెడుతున్నట్లు ఫిర్యాదు చేసారు. విచారించి న్యాయం చేయాలని కోరారన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

# ఆగస్టు 7న గాంధీ బొమ్మ దగ్గర ధర్నా నిర్వహణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినో త్సవ సందర్భంగా నెల్లూరు లోని గాంధీ బొమ్మ కూడలి దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించబడును ఈ ధర్నాలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, కార్మికులు కార్మిక సంఘం నాయకులు అందరూ పాల్గొనాల్సిందిగా నెల్లూరు జిల్లా సమితి పిలుపునిస్తుం. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర సహాయక కార్యదర్శి పముజుల హరి జిల్లా నెల్లూరు జిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నిర్వహణ కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫ్లోరోసిస్ నియంత్రణ, నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ములముడి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్లోరోసిస్ నియంత్రణ, నిర్వహణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్షద్ హుస్సేన్, పెంచలయ్య, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సినీ నటుడు రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దిల్ దివానే ఫేం ద్వారా హీరోగా పరిచయమైన సినీ హీరో రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ జన్మ వేడుకలకు అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి తండ్రి న్యాయవాది ఎం.రవీందర్ రెడ్డితో తనకున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ హీరోగా రోహిత్ మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నూక రాజు మదన్ కుమార్ రెడ్డి పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండల తహసిల్దార్‌గా లాజరస్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల కార్యా లయంలో మండల రెవెన్యూ అధికారిగా లాజరస్ బాధ్యతలు చేపట్టారు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన నెల్లూరుకు వచ్చారు ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రైతుల సంక్షేమానికి పని చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంక టేష్, వీఆర్వోలు డివి రమణయ్య, గున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగరం తహసిల్దార్‌గా వసంతరావు బాధ్యతలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండల తాసిల్దారుగా వీర వసంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటివరకు పొదలకూరు మండల తాసిల్దారుగా వసంతరావు విధులు నిర్వహిస్తూ వచ్చారు. జిల్లా వ్యాప్త బదిలీల నేపథ్యంలో వసంతరావు అనంతసాగరంకు రావడం జరిగింది. నూతనంగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మండల సమస్యలు పరిష్కరణ విషయంలో సమన్వయంతో పని చేద్దామని తహసిల్దార్ అన్నారు.



# సోమిరెడ్డి అవినీతితో రైతుల కంట కన్నీరు

- టీడీపీ నిర్లక్ష్యం వల్లే యాష్ పాండ్‌కు గండి
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సోమిరెడ్డి, ఆయన కొడుకు ధనదాహానికి యాష్ పాండ్‌కు గండిపడి రైతుల పొలాలు సర్వనాశనం అయ్యాయని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోమిరెడ్డి 2019 ఎన్నికలకు ముందు యాష్ పాండ్ టెండర్లు పిలిపించి, కాంట్రాక్ట్ చేసుకొని, కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు దండుకొని రైతుల ప్రయోజనాలను విస్మరించాడన్నారు. యాష్ పాండ్ ప్రమాదానికి బూడిద పూడిక తీట పనులకు సోమిరెడ్డి అడ్డంకి సృష్టించడమే కారణమని విమర్శించారు. సోమిరెడ్డి, ఆయన కొడుకు నెలకు 16 బల్కర్ల ద్వారా ఫ్లై యాష్ అక్రమ రవాణా చేస్తూ, నెలకు 16 లక్షలు గడిస్తున్నాడని ధ్వజమెత్తారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు సర్వేపల్లి ప్రజల క్షేమం కోసం, సంచులు తీసుకొని తిరగడం మానుకోవాలని హితవు పలికారు. సోమిరెడ్డికి తల పనిచేయటం లేదని ధ్వజమెత్తారు. యాష్ పాండ్ ఘటనకు సంబంధించి ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూముల నష్టపోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడంలో కూడా జాప్యం జరుగుతుందని జెన్కో ఎండీలుగా పనిచేసిన వారికి అనేక సార్లు ఈ విషయాన్ని తీసుకుని వెళ్లిన వారి వాటాను మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. నష్టపోయిన మత్స్యకారులు, రైతుల పక్షాన నిలబడి తాము రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

# చేనేత సమస్యలపై మంత్రికి వినతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవితని రాష్ట్రంలోనూ దేశంలోనూ చేనేత పరిశ్రమ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుగుడే మాధవస్వామి పిల్లలమర్రి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు జొన్నాదుల భారతి కడుపు కన్నయ్య పముజుల హరి సహాయ కార్యదర్శులు గొట్టుముక్కల బాలాజీ యక్కల పీతాంబరధరరావు సంఘం మాజీ అధ్యక్షులు కట్ట హేమసుందరరావు రాష్ట్ర సమితి సభ్యులు గజవల్లి వెంకటకృష్ణ బత్తుల గిరిదొడ్డి ఈశ్వరరావు కొడాలి రామకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. చేనేత సమస్యల పట్ల జరిగిన చర్చల్లో మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మీరు సూచించిన విధంగా ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించడానికి తప్పనిసరిగా మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటాను ముఖ్యమంత్రికి లోకేష్ బాబుకి కూడా తెలియజేసి ఈ సమస్యలను పరిష్కారం చేసే విధంగా తగిన కృషి చేస్తామని అలాగే జీఎస్టీ రిజర్వేషన్ యాక్ట్‌ను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి జీఎస్టీని ఎత్తివేసే విధంగా రిజర్వేషన్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని మంత్రి తెలియజేశారు. సందర్భంగా మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత సురక్షితమని అంగన్వాడీ సూపర్వేజర్ అరుణ తెలిపారు. బ్రాహ్మణక్రాక ఎస్టీ కాలనీ అంగన్వాడీ సెంటర్‌లో సామూహికంగా తల్లిపాలు వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు వంటేరు జయచంద్రారెడ్డి, సర్పంచ్ ఇండ్ల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలలో అన్ని పోషకాలు, విటమిన్స్, ప్రోటీన్స్ సమృద్ధిగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగుతూ పెరిగే పిల్లలకు డయాబెటిస్, ఒబిసిటీ వంటి సమస్యలు దరిచేరవన్నారు. దీంతోపాటు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. తల్లి బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లులలో ఆక్సిటోసిన్ హార్మోను రిలీజ్ కావడంవల్ల బెస్ట్ క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండదన్నారు. పుట్టిన శిశువు నుంచి ఏడాదిన్నర వరకు తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలన్నారు. బిడ్డకు పోత పాలు తాగించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలం తహసిల్దారుగా శ్రీనివాసులు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండల రెవెన్యూ అధికారిగా ఎన్.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు, మండల వివిధ పార్టీ నాయకులు, ప్రముఖులు ఆయనకు స్వాగతం పలికారు, ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తానని సేవలందిస్తానని తాసిల్దార్ అన్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలసిన టీడీపీ నేతలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి తహసిల్దార్ ను కార్యాలయంలో సోమవారం జలదంకి టిడిపి నేతలు మునగాల తిరుమలరెడ్డి.ముచ్చలా మధుసూదన్ రెడ్డిలు సోమవారం జలదంకి నూతన తాసిల్దారగా నియమితులైన హేమంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జలదంకి మండలంలోని పలు సమస్యలు గురించి తెలిపారు. జలదంకి మండలం లోని ముఖ్యంగా రైతులకు సమస్యలు ఎక్కువగా ఉన్నాయి వాటిని పరిష్కరిచండి అని తహసిల్దారును కోరారు.



# తల్లిపాలు అమృతంతో సమానం..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి లక్ష్మీ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక రామ మందిరం అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులకు పలు సూచనలు జారీ చేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందించడం ద్వారా పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే బిడ్డకు పాలివ్వడం ద్వారా తల్లి రొమ్ము క్యాన్సర్ నుండి బయటపడే అవకాశం వుందన్నారు. బిడ్డకు పాలు పట్టే వుధానం, ఎలాంటి ఆహారం తింటే బాలింతలకు పాలు సమృద్ధిగా ఉత్పత్తి అవుతాయి లాంటి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు బి ఇందిర, జె ప్రవీణ కుమారి, కె స్వాతి, ఆశా కార్యకర్తలు వై రమణమ్మ, టి వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులు ఆదాల కాకాని భేటీ



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్, సర్వేపల్లి నియోజకవర్గాల ఇన్‌చార్జులు, మాజీ మంత్రులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కాకాని గోవర్ధన్‌రెడ్డి ఇరువురు సాయంత్రం భేటీ అయ్యారు. నెల్లూరు రామ్మూర్తి నగర్‌లోని ఆదాల క్యాంపు కార్యాలయంలో(రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం)మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డితో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్రనాయకులు జిల్లా రాజకీయ అంశాలు, పార్టీ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, టీడీపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని రామారావులతో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సోమవారం 'ప్రజాదర్బార్' గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

# బోగోలు తహసిల్దార్‌గా సురేష్ బాబు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తహసిల్దార్‌గా మలిశెట్టి సురేష్ బాబు సోమవారం బాధ్యతల స్వీకరించారు. ఎన్నికల ముగిసిన అనంతరం సాధారణ బదిలీలో భాగంగా బోగోలు మండల తాసిల్దార్ నిమతులయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. బోగోలు మండలం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్‌కు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సాధనంగా ఆహ్వానం పలికారు.

## పేదలకు నిత్యావసరాలు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** త్యాగరాజావీది లోని కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో "రెడ్" సంస్థ ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ఆం, ద్రమహిళా మండలి సహకారంతోపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికీ దాతలు గా పొత్తూరి విజయకుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డాక్టర్ రోహిణమ్మ దివ్యంగులకి సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ మండలి కార్యదర్శి విష్ణువందన ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తనూజ రెడ్డి, సభ్యులు స్నేహలత రెడ్డి, శశిరేఖ, లక్ష్మి రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, కోడిపర్తి శ్రీధర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చైతన్య కన్స్ట్రక్షన్ అధినేత చైతన్య కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం మారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమాత్మయ మాట్లాడుతూ దాతలు పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో గంట వారి పల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో మత్తుకు బానిస కావద్దు




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, స్వచ్ఛంద సేవా సంస్థ రాస్ ఐఆర్‌సిఏ సహకారంతో పొగాకు, గుట్కా మత్తు పదార్థాల నిషేధం మీద అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ యువత పొగాకు ఉత్పత్తుల వాడకం వలన దుష్పరిమానాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కౌన్సిలర్ పి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలో మత్తుకు బానిస కావద్దు తెలియజేశారు. ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ పొగాకు వాడకం ప్రాణానికి హానికరం అని తెలిసినా, సరదాగా మొదలైన అలవాటు వ్యసనంగా మారి ప్రాణాలనే బలి తీసుకుంటుందని, మనదేశంలో ఏటా సుమారు13.5 లక్షల మంది పొగాకు వాడడం వల్ల మరణిస్తున్నారని పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజలకు ప్రజారోగ్యానికి సమాజానికి పర్యావరణానికి హాని కలుగుతుందని, ఈ పొగాకు ఉత్పత్తుల నిషేధం లో ప్రతి యువత భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ పీర్ ఎడ్యుకేటర్ ఎం. దామోదరం, కళాశాల అధ్యాపకులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సీఎన్ లతా మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహశీల్దార్ సన్మానించిన డీలర్ల సంఘం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల నూతనంగా పదవీ బాధ్యత చేపట్టిన తతహశీల్దార్‌ను మండలంలో ఉన్న డీలర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో డీలర్లు గిరిరాజు, వెంకటేష్ యాదవ్, దాము, మునికృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంక మరాజు పేర్కొన్నారు.సోమవారం విజయపురం మండలం శ్రీహరిపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఆరోగ్య కార్యకర్త చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, విజయ, ఆశ కార్యకర్త సుజాత పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలోని, కోగిలేరు గ్రామపంచాయతీ బసవరాజు కండ గ్రామానికి చెందిన విద్యార్థి కె.సాయికిరణ్(23) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కె.వెంకటరమణ కుమారుడు కె.సాయికిరణ స్థానిక గంగవరం మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజీలో ఎంసీఏ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం ద్విచక్ర వాహనంపై పలమనేరుకు వెళుతుండగా వంటిల్లు గ్రామ సమీపంలో మోటార్ సైకిల్‌ను ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొనడంతో కిందపడిన సాయికిరణ్ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ప్రైవేటు వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు సలహాతో మెరువైన చికిత్స కోసం వేలూరు సీఎం సి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచాలి




**గూడూరు, మేజర్‌న్యూస్:** ఇసుకను భవన నిర్మాణాలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆందోళన చేశారు. సోమ వారం ఉదయం భవన నిర్మాణ కార్మిక సంఘం గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలందరికీ ఇసుక ఉచితంగా అందించాలని కోరుతూ వివేకానంద రోడ్, ముత్యాల పేట, రైతు బజార్, మీదుగా రాజా వీధి, గాంధీ బొమ్మ, సంగం థియేటర్ హాస్పిటల్ రోడ్డు మీదుగా, ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా, కార్మికులు ఇసుక ఉచితంగా ఇవ్వాలి, ఇసుకను అందుబాటులో ఉంచాలి, కూలీలకు పని కల్పించాలి, అనే వినాదాలతో ప్రభుత్వంపై నిరసనలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు పి శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరములు కాలంలో భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టిందని, సంక్షేమ బోర్డుని రద్దుచేయడంతో వందలాదిమంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కోసం వేల రూపాయలు డబ్బులు పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి గత ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 1214 తీసుకువచ్చి కార్మికుల కడుపు కొట్టిందని తెలిపారు. గౌరవా ధ్యక్షులు జోగి శివకుమార్ మాట్లాడుతూ గూడూరు పరిసర ప్రాంతాల్లో ఇసుక లేక రోజువారి పని చేసుకునే కూలీలు పని లేక ఇంటికే పరిమితం అయి పోతున్నారని, కావున ఉచితంగా ఇసుకను ఏర్పాటు చేయాలని ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తమ చాంబర్ నుండి వెలుపల వున్న కార్మికుల దగ్గరకు ఆర్డిఓ వచ్చి కార్మికులకు బాలిరెడ్డిపాలెం సర్కిల్ నందు ఇసుక క్వారీలు ఏర్పాటు చేస్తామని, భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో హామీని ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సేలం సేకరాచారి గండికోట మధు, ఎస్.డి.రఫి, బండి కిష్టయ్య ఎన్.నాగేంద్ర, ఎస్.డి. సజాద్ మేస్త్రి, బాబు మేస్త్రి (కువైట్) సాయి,బి.వి.రమణయ్య ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నుండి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి, ఆర్టీసీ అధికారులకు పిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు విన్నవించడం జరిగిందన్నారు. ఉదయం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బసౌకర్యంలేదన్నారు.ఇంతకుమునపు



విద్యార్థులు పరీక్ష రాసేందుకు, సిమ్స్ చికిత్స కొరకు తిరుపతి వేలూరు, సిఎంసి, ఇతర ప్రాంతాలకుబస్సు సౌకర్యం కలదు అన్నారు. గత ప్రభుత్వం పలమనేరు బస్సులను పుంగనూరు, చిత్తూరు, ఇతర ఆర్టీసీ డిపోలకుఎక్స్ప్రెస్ సర్వీసులన్నీయు తరలించారు.ప్రస్తుతంపలమనేరు ఆర్టీసీ డిపో నందుపల్లె వెలుగు బస్సులు మాత్రమే కలవు.ఈ విషయం గురించిఆర్టీసీ పై అధికారులుఅనేకపర్యాయములుతెలిపామన్నారు. కానీ ఇంతవరకు వారు ఎటువంటిచర్యలు తీసుకున్న లేదన్నారు. ఆర్టీసీ పై అధికారులతో సంప్రదించి ప్రజలకు ప్రయాణ సౌకర్యంకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం పిళ్లే, నరసింహులు, సన్నీ రాజు, నారాయణ, దవనముని, సీతారామయ్య, దేవరాజులు, దొరస్వామి, విజయ్ కుమార్ రెడ్డి, నాగ శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, సేగు రాఘవయ్య,వెంకటరమణ, రెడ్డప్ప, సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.49 వేలు విరాళం

**కుప్పం, మేజర్‌న్యూస్:** అమరావతి రాజధాని నిర్మాణానికి మహిళా సంఘాలు నలభై తొమ్మిది వేల రూపాయల విరాళంను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసురావు కు అందించారు.కుప్పం పురపాలక సంఘం పరిధిలోని కమతమూరు సచివాలయం నందు సోమవారం నిర్వహించిన వార్డు మహిళా సమాఖ్య మీటింగ్‌కు కుప్పం పురపాలక సంఘం కమిషనరు శ్రీనివాసురావు హాజరయ్యారు. ఈ మీటింగ్ నందు ఇళ్ళ వద్ద శుభ్రత,మహిళల అభివృద్ధికి సంబందించిన పలు అంశాలను చర్చించడం జరిగినది.అనంతరం కనకదుర్గా వార్డు మహిళా సమాఖ్య కమతమూరు వారు అమరావతి రాజధాని నిర్మాణం కోసం నలభై తొమ్మిది వేల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమతమూరు మాజీ సర్పంచ్



వి.జి.ప్రతాప్, ఇతర ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది జగదీశ్ (సి.ఓ.) శోభ (సిఓ) పాల్గొన్నారు.

# తిరుపతి ఎస్వీయూ నాన్ టీచింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా కోటాగారం మురళి

– సన్మానించిన ఎస్వీయూ హాస్టల్ ఉద్యోగులు, పారిశుధ్యకార్మికులు

తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్: శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నాన్ టీచింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా కోటాగారం మురళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం తిరుపతి ఎస్వీయూనివర్సిటీ ప్రాంగణంలోని పరిపాలన భవనం ఎదుట ఎస్వీయూ హాస్టల్‌ఉద్యోగులు, పారిశుధ్యకార్మికులు ఆయనను ఘనంగా సన్మానించారు. దుశాలువాలు కప్పి గజమాలవేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోటగారం మురళి మాట్లాడుతూ ఎస్వీయూ నాన్ టీచింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషంగాఉందన్నారు. వర్సిటీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. అంతేకాకుండా చిరుద్యోగులు తమపై నమ్మకంతో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్నుకునందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వర్సిటీలో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను ప్రెసిడెంట్ గుర్రంకొండ శ్రీధర్, సెక్రటరీ సుబ్రమణ్యం వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.



## నూతన తహశీల్దార్‌ను కలిసిన టీడీపీ నేతలు



**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండల తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మండలంలోని రెవెన్యూ సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సమస్యల పరిష్కార దిశగా ప్రయాణిస్తామని దానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దేవ సుందరం, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటేష్, మాజీ సర్పంచ్ పుష్పరాజ్, జ్యోతిశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా శంకర్ యాదవ్



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన శంకర్ యాదవ్ నియమితులయ్యారు. న్యూఢిల్లీలో సంగం జాతీయ మహాసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత మహాసభ జాతీయ అధ్యక్షులు, మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శి నత్తు నరేంద్ర యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన పెద్దలకు అందరికీ కృతజ్ఞతలు యాదవులకు సంబంధించి ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే వారికి న్యాయం చేస్తానని తెలియజేశారు. యాదవ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు.

## బోయకొండ గంగమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో సోమవారం జరిగిన హుండీ లెక్కింపులో 37 రోజులకు గాను నగదు రూపంలో రూపాయలు ఎనబై ఆరు లక్షల ఎనబై ఐదు వేలా పది రూపాయలు,బంగారు ముప్పై మూడు గ్రాములు, వెండి ఆరువందల తొంబై గ్రాములు,యూయస్ ఏ ఒకటి డాలర్ ఒక నోటు,బాంగ్లాదేశ్ 20 డాకా 1 నోటు,బాంగ్లాదేశ్ వందడాకా ఒకనోటు, బాంగ్లాదేశ్ పది డాకా ఒక నోటు,సౌదీ అరేబియన్ ఒక రాయల్ ఒకనోటు అలాగే రణబేరి గంగమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూపాయలు అరవై తొమ్మిది వేలా ఎనిమిది వందలా ఎనబై ఎనిమిది రూపాయలు వచ్చినదని దేవస్థాన ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి జే.ఏ కాంబరం తెల్పారు. ఆలయ అర్చకులు మదనపల్లి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎ.రవికిరణ్ కూమార్ రెడ్డి, పోలీసులు, ఆలయ సిబ్బంది, పుంగనూరు ఇండియన్ బ్యాంక్ వారు పాల్గొన్నారు.

## శిశువుకు తల్లిపాలు అమృతం



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** తల్లిపాలు శివవుకు తల్లిపాలు అమృతంతో సమానమని ఎఎన్‌ఎం కవిత పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండలం మేగనూరు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు ప్రసవం అయిన అర గంట తర్వాత పిల్లలకు ముర్రు పాలు ఇవ్వచ్చని ఆ పాలు చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరిగేందుకు పని చేస్తాయని తెలిపారు. శిశువు ఆరోగ్యంగా, బలంగా ఉండేందుకు తల్లిపాలు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్బవతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ విష్ణుప్రియ మహిళా పోలీస్ అనూష, అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్న, శంకరమ్మ, సుబరత్నమ్మ,ఆశా వర్కర్లు నారాయణమ్మ, సౌజన్య, దేశం పార్టీ నాయకులు అమరేంద్ర, శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ విజయ, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాలు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆద్వర్యంలో ఆరోగ్య సంజీవని కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం గూడూరు ప్రాంతీయ ప్రభుత్వ హాస్పిటల్ నందు డాక్టర్ సి.ఆర్.రెడ్డి జ్ఞాపకార్ధం Dr C.R.రెడ్డి ఆరోగ్య సంజీవని" అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ జనార్దన్ రెడ్డి డాక్టర్ రోహిణి సహకారంతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ చంద్రశేఖర్, డాక్టర్ రవికుమార్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మెడనూరు సురేష్ రెడ్డి,నక్క రామకృష్ణ, శ్యామ్, కోట వెంకటేశ్వర్లు, పిల్లెళ్ల శీను, పోతిరెడ్డి పెంచలయ్య, నాగరాజు, సంచి ముని ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది సాయి సతీష్ పాల్గొన్నారు.

## నీటి నాణ్యత పరిశీలించిన కేంద్ర బృందం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం సోమవారం మంచినీటి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ నీటి నాణ్యత పరిశీలకులు రాజకుమార్ పంచాయతీ పరిధిలోని కోగిలేరు, బసవరాజుకండ్రిగ, పొట్టగానిపల్లిలో మంచి నీటి ట్యాంకులు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామాల్లోని పలు ఇళ్ల వద్ద మంచినీటిని పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీవరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామాల్లో మంచినీటి నాణ్యత ప్రమాణాలను పరిశీలించడంతోపాటు గ్రామాల్లో మంచినీటికి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించనున్నట్లు తెలిపారు. దీంతో రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ హేమలత, ఎంపీఓ సుధాకర్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వనజ పాల్గొన్నారు.

## కుప్పం డి.ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి.పార్ధసారధి



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం సబ్ డివిజనల్ డీఎస్పీగా పార్థసారథి సోమవారం బాధితుల స్వీకరించారు.గతంలో కుప్పం డిఎస్పీగా ఉన్న శ్రీనాథ్ ను ప్రభుత్వం ఇంటెలిజెన్స్ కు బదిలీ చేయగా విజయవాడ సి ఎస్ బి లో పనిచేస్తున్న పార్థసారధిని కుప్పంకు బదిలీ చేశారు.దీంతో సోమవారం కుప్పం డిఎస్పీగా పార్థసారథి బాధితులు స్వీకరించగా ఆయనకు సబ్ డివిజనల్ పరిధిలోని పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం సబ్ డివిజన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.అక్రమంగా మద్యం, గంజాయి అమ్మినా.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బోధ నేతర సిబ్బంది ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 2 ఫౌండేషన్ డే సందర్భంగా బోధ నేతర సిబ్బంది సంగం ఆధ్వర్యంలో సోమవారం క్రీడా పోటీలు జరగనున్న నేపథ్యంలో వైస్ ఛాన్సలర్ అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడు ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుర్రంకొండ శ్రీధర్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి సంవత్సరానికి ఒకసారి జరిగే ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోటగారం మురళి సంయుక్త కార్యదర్శి ముత్తు వేలు కోశాధికారి గురు ప్రసాద్ మీడియా కోఆర్డినేటర్ మనోజ్ సింగ్, కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి సంపద తరలించరాదని అన్నందకు వ్యక్తిపై దాడి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రకృతి సంపద అయిన ఇసుక, మట్టి, కలపను అక్రమంగా తరలించరాదని ఫిర్యాదు చేసినందుకు ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన సంఘటన వెదురుకుప్పం మండలం తిప్పినాయుడు పల్లి లో జరిగింది. బాధితుడు గుణశేఖర్ తెలిపిన వివరాల మేరకు తిప్పినాయుడు పల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ అతని అనుచరులు పంచాయతీ పరిధిలోని అక్రమంగా ఇసుక, మట్టి, గ్రావెల్ లను తరలిస్తున్నారని విఆర్ఓ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విఆర్ఓ రాజశేఖర్ కు సమాచారం ఇవ్వడంతో గుణశేఖర్ తమ గ్రామమైన తిప్పినాయుడు పల్లికి ఆదివారం వెళుతున్న సమయంలో రాజశేఖర్ తన అనుచరులతో జెసిబిలను రోడ్డుకు అడ్డంగా పెట్టి తనపైనే ఫిర్యాదు చేసే ధైర్యం నీకు ఎక్కడ ఉంది అని నిలదీసినట్లు చెప్పారు. అంతేకాకుండా తనను కులం పేరుతో దూషించి దాడి చేశారు. దాడిలో తనకు గాయాలు కావడంతో వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశాను. చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొంది సోమవారం తిప్పినాయుడు పల్లి గ్రామానికి రావడం జరిగిందని, అయినప్పటికీ తనను చంపేస్తామని బెదిరిస్తున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని తనకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి, తనపై దాడి జరిపిన రాజశేఖర్ అతను అనుచరులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు గుణశేఖర్ కోరారు.

## భారీగా అక్రమ మద్యం స్వాధీనం ఇద్దరి అరెస్ట్

**నాయుడుపేట మేజర్ న్యూస్:** నాయుడుపేట స్పెషల్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల అంబేద్కర్ బొమ్మ సెంటర్ సోమవారం నాయుడుపేట పట్టణం నందు ఇద్దరు వ్యక్తులు హోండా యాక్టివా ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలు తరలిస్తూ పట్టుబడినారు. వారి వద్ద నుండి 180 ఎం.ఎల్ పరిమాణంలో 72 మద్యం సీసాలను మరియు హోండా యాక్టివా ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకుని, వారిద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగినదని సెబ్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సదరు ఇద్దరు వ్యక్తులను విచారణ జరిపిన అనంతరం గౌరవ మేజిస్ట్రేట్ వారి ముందు హాజరు మరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.



# తల్లిపాలు బిడ్డలకు శ్రేయం.. ఇరువురికి ఆరోగ్యదాయకం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డలకు అత్యంత శ్రేయస్కరమని, తల్లి తన బిడ్డకు తనపాలనే ఇవ్వడం ఇరువురికి ఆరోగ్యదాయకమని ఆత్మకూరు మండలం మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూషా పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆత్మకూరు మండలంలోని మహిమలూరులో సోమవారం ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ ఎన్.కేశవ నారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన అవగాహనా సదస్సులో అతిధిగా పాల్గొన్న డాక్టర్ అనూషా ప్రసంగించారు. తొలుత అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె ప్రసంగిస్తూ తల్లీ, బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల నుండి పౌష్టికాహారం, బాలసంజీవని, పాలు, కోడిగ్రడ్లు, తదితరాలను సమకూరుస్తుందని ఆమె తెలిపారు. ఈ ఆహారం తీసుకోవడంతో పాటు గర్భిణీలు తమకు అందుబాటులో లభించే పౌష్టికాహారం కూడా తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉండడంతోపాటు తమకు పుట్టే బిడ్డలకు సమృద్ధిగా పాలు లభిస్తాయన్నారు. తల్లిపాలలో అత్యంత శ్రేష్టమైన విటమిన్లు, రోగనిరోధకశక్తి ఉంటుందని, పుట్టిన కొద్దిసేపటినుండే తల్లి తన బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడం అత్యంత ప్రయోజనకరమని ఆమె పేర్కొన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.నాగేశ్వరమ్మ, ఎన్.కేశవనారాయణమ్మలు మాట్లాడుతూ.. తల్లిపాల విశిష్టతలను మహిళలందరికీ వివరించి తగిన అవగాహన కల్పించి మరింతగా చైతన్యపరచాలన్న లక్ష్యంగా తాము ప్రతిఏటా ఆగస్టు 1నుండి 7వతేదీ వరకు వారం రోజుల పాటు అవగాహనా ర్యాలీలు. సదస్సులు నిర్వహిస్తుంటామని, గ్రామగ్రామాన, వాడవాడలా తాము నిర్వహించే కార్యక్రమాల ద్వారా అందరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. తల్లిపాలను తమబిడ్డలకు ఇవ్వడం ద్వారా ఎలాంటి వ్యాధులు దరిచేరకుండేలా ఉంటుందని, ఏమాత్రం తల్లులు అశ్రద్ధ చేసినా ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని, కొండంత చికిత్సకన్నా గోరంత జాగ్రత్తమేలు అనే నానుడిని అందరూ మననం చేసుకొంటూ తమ బిడ్డలకు తమపాలనే ఇచ్చేలా అలవాటు చేసుకోవాలని కోరారు. తల్లిపాల ప్రాధాన్యత, ఆపాలలోని బలవర్ధకపు లక్షణాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కేశవరత్నమ్మ, శారదజయకుమారి, రాములమ్మ, సుజాత, నాగేశ్వరమ్మ, నాగరత్నమ్మ, వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సహాయకులు, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డలకు అత్యంత ఆరోగ్యకరం : సీడీపీఓ సునీలత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డలకు అత్యంత ఆరోగ్యకమని, రోగనిరోధకశక్తిని పెంచుతాయని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని టెక్కె అంగన్‌వాడీ కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ జిల్లా పిడి హేనాసుజన్ ఆదేశాలతో ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపివో పి.సునీలత పాల్గని ప్రసంగిస్తూ సమాజంలో తల్లిపాలను బిడ్డలకు ఇచ్చే విషయమై మహిళలకు పలు అపోహలున్నాయని, ఈ అపోహలను తొలగించేందుకుగాను ప్రతిఏటా ప్రభుత్వం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 1నుండి 7వతేదీ వరకు మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీలు, బాలింతలు తల్లిపాల విశిష్టతను గుర్తించి గమనించి తమ బిడ్డలకు ఖచ్చితంగా ఇచ్చేలా అలవాటు చేసుకోవలని ఆమె సూచించారు. తల్లిపాలలో పోషకవిలువల ఆహారం బిడ్డకు సమృద్ధిగా ఉంటుందన్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే బిడ్డకు అమృతంలాంటి ముర్రుపాలు ఇవ్వాలని, అనంతరం తమ పాలనే బిడ్డలకు ఆరునెలలు కొనసాగించాలని సునీలత కోరారు. స్థానిక అర్బన్‌పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా ప్రసంగిస్తూ తల్లిపాలు ఎంతో విశిష్టత కలిగి ఉంటాయన్నారు. తల్లులు కూడా తమ బిడ్డలకు సమృద్ధిగా పాలు ఇచ్చేలా గర్భిణీగా ఉన్న సమయంలో పోషకవిలువల ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. గర్భిణీలు తల్లిపాల ప్రాధాన్యతపట్ల పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, తగిన చైతన్యం పొంది ఇతర మహిళలకు తల్లిపాల ప్రాధాన్యతను గురించి వివరించాలని, తల్లిపాలవారోత్సవాల కార్యక్రమానికి సార్ధకత చేకూర్చాలని ఆమె కోరారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త నారాయణమ్మ భర్త రమణయ్య జ్ఞాపకార్ధం ఆమె కుమార్తె కొమ్మి శ్రీలక్ష్మి, అల్లుడు కె.శ్రీనివాసులు దంపతులు విరాళంగా సమకూర్చిన ప్లేట్లు, గ్లాసులను సునీలత పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ రత్నమ్మ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను అంగన్‌వాడీ కార్యకర్తలు తరచూ అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ సిద్ధం సుధాకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు నారాయణమ్మ, సుజాత, గుల్జార్‌బేగమ్, హమీదా, అంగన్‌వాడీ కేంద్ర సహాయకులు, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# బీద లక్ష్మానంద స్వచ్ఛంద సామాజిక సేవలకు ఆత్మీయ సన్మానం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ రక్తదాన చైతన్యకర్త ,లైవ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మరియు బిట్రగుంట గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న బీద లక్ష్మానంద కావలి డివిజన్ పరిధిలో 2012 నుండి లైవ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ సభ్యుడుగా మరియు కావలి రెడ్ క్రాస్ సభ్యులుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి శ్రీకాళహస్తి పట్టణంకి చెందిన యువతరం సేవా సమితి వారు 10వ వార్షికోత్సవం సందర్భంగా వసుదైక కుటుంబం అనే వేదికగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన స్వచ్ఛంద సేవకులతో బీద లక్ష్మనందకు శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మన్ రమేష్ బాబు చేతుల మీదుగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ సామాజిక సేవలో తనకు తోడ్పడిన ప్రతి ఒక్క ఆత్మీయ మిత్ర బృందానికి, వాలంటీర్లకు ఈ ఆత్మీయ సన్మానం అంకితం అని మరియు ఈ ప్రోత్సాహంతో సమాజం మీద తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.తన సేవలు గుర్తించి ఆత్మీయ సన్మానం చేసిన శ్రీకాళహస్తి టీం యువతరం సేవా సమితి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తల్లిపాలవారోత్సవాల అవగాహనా సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలి ఎస్‌సికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాలవారోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన అవగాహనా ర్యాలీ, సదస్సులో ముఖ్యఅతిధిగా ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పాల్గొని ప్రసంగించారు. పుట్టే బిడ్డలకు తల్లిపాలు అత్యంత శ్రేష్టమని, బహుళ ప్రయోజనకరమని ఆమె పేర్కొన్నారు. ప్రతి మహిళ తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ప్రధానంగా గర్భిణీలు తమకు పుట్టే బిడ్డలకు గంటలోపే తమ ముర్రుపాలను ఇవ్వాలని, ఆరునెలల వరకు తమ పాలనే ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారం ఇవ్వాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటలక్ష్మి, నరసమ్మ, సరస్వతి, నాగేశ్వరమ్మ, అంగన్‌వాడీ హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీ అరుంధతి వాడలోని అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ కె.కోటేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కే.కోటేశ్వరి మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డలకు తల్లిపాలు అమృతం లాంటివని, తల్లి మురిపాలు పుట్టిన బిడ్డకు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని, బిడ్డకు ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని అన్నారు. బిడ్డకు పాలిచ్చే సమయంలో తల్లి మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వం ఉచితంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోగోలు మండల తహసిల్దార్‌గా మలిశెట్టి సురేష్ బాబు నియామకం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మండలం తహసిల్దార్‌గా మలిశెట్టి సురేష్ బాబు సోమవారం బాధ్యతల స్వీకరించారు. ఎన్నికల ముగిసిన అనంతరం సాధారణ బదిలీలో భాగంగా బోగోలు మండల తాసిల్దార్ నిమతుల య్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. మండలం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్య ఉంటే నేరుగా మన దృష్టికి తీసుకురావాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్‌కు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సాధనంగా ఆహ్వానం పలికారు.

# సాగరం తాసిల్దార్‌గా వసంతరావు బాధ్యతలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండల తాసిల్దారుగా వీర వసంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటివరకు పొదలకూరు మండల తహసిల్దారుగా వసంతరావు విధులు నిర్వహిస్తూ వచ్చారు. జిల్లా వ్యాప్త బదిలీల నేపథ్యంలో వసంతరావు అనంతసాగరంకు రావడం జరిగింది. నూతనంగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మండల సమస్యలు పరిష్కరణ విషయంలో సమన్వయంతో పని చేద్దామని తాసిల్దార్ అన్నారు.